## క్లుప్తంగా

### హెచ్‌ఎంకు రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డు



హెచ్ఎంను సత్కరిస్తున్న క్లబ్ నిర్వాహకులు

కంబాలచెరువు: స్థానిక లాలా చెరువు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.మల్లేశ్వరరావును రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్ ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డ్‌తో సత్కరించింది. పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు మల్లేశ్వరరావుకు అవార్డు ప్రదానం చేశారు. పాఠశాల నిర్వహణ, సామాజిక కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యం, వివిధ అంశాల్లో పాఠశాల విద్యార్థుల ప్రతిభ వంటి అంశాల్లో మల్లేశ్వరరావుని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్టు అధ్యక్షుడు రాజా తెలిపారు. చైర్మన్ ఎస్‌టీ.కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు రాజేంద్ర, సరితా రంజని, పీవీవీ రమణ, సంగాడి రవి కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మేధోసంపత్తి హక్కులపై శిక్షణ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో మేధోసంపత్తి హక్కులపై శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కళాశాల వృక్షశాస్త్రం, హైదరాబాద్ ఈవా పేటెంట్ సర్వీస్ సంస్థ సంయుక్తం ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు అన్నారు. మేధో సంపత్తి హక్కులపై అధ్యాపకులందరికీ అవగాహన ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈవా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మద్దిపాటి శ్రీనివాస్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిస్తూ అధ్యాపకులకు మేధోసంపత్తి హక్కులపై పలు అంశాలను వివరించారన్నారు.

### రక్తదానం

కంబాలచెరువు: స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో శనివారం రక్తదాన శిబిరం శనివారం నిర్వహించారు. డాక్టర్ వైఎస్సార్, జక్కంపూడి రామ్మోహనరావు బ్లడ్ సెంటర్‌లో 100 మంది ఎన్ఎస్ఎస్, ఇండియన్ యూత్ రెడ్ క్రాస్ వలంటీర్లు రక్తదానం చేసినట్టు ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి తెలిపారు. రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సతీమణి రాజశ్రీ ఈ రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ముఖ్య అతిథులుగా ఇండియన్ రెడ్ క్రాస్ ఈసీ డాక్టర్ జీఎస్‌వీపీవీఎస్ మహాలక్ష్మి, యూత్ రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ వై.ప్రకాష్‌కుమార్ హాజరయ్యారన్నారు. రక్తదాతలకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీనియర్ మేనేజర్ సురేష్ అడపాల, మేనేజర్ వీఆర్.కృష్ణ పండ్లు పంపిణీ చేశారన్నారు. శిబిరంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జీవీఎస్.నాగేశ్వరరావు, డాక్టర్ బీహెచ్‌వీ రమాదేవి రక్తదానం చేశారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సీహెచ్.ఫణి కుమార్, ఎస్‌కే.ఎస్.రెహమాన్, వైస్ ప్రిన్సిపాల్ దుర్గా ప్రసాద్, బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డి.రామకృష్ణ, యానిమేషన్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

### రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

కడియం: దామిరెడ్డిపల్లి గ్రామంలో రూ.15లక్షలతో పలు సీసీరోడ్లకు శనివారం వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. పార్టీ నాయకులు రంపం గోపాలకృష్ణ, సచివాలయకన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు కోర్టు ప్రాంగణంలో స్వచ్ఛతా హి సేవా

కంబాలచెరువు: జిల్లా కోర్టు ప్రాంగణంలో ఆదివార ఉదయం 9 గంటలకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన జడ్జి గంధం సునీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండో తేదీ జిల్లా కోర్టు ఆవరణలో సాయంత్రం 3 గంటలకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పరిశుభ్రత పరిరక్షణ కార్యక్రమాలు, వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పొడి చెత్త, తడి చెత్త తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

### రోడ్లపై వ్యర్థాలు వేయవద్దు



వ్యాపారులకు సూచనలు ఇస్తున్న ట్రైనీ కలెక్టర్ యశ్వంత్‌కుమార్ రెడ్డి

ధవళేశ్వరం: వ్యర్థాలను రోడ్లపై వేయవద్దని ట్రైనీ కలెక్టర్ యశ్వంత్‌కుమార్ రెడ్డి సూచించారు. శనివారం స్థానిక మార్కెట్ తదితర ప్రాంతాలను ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు ట్రైనీ కలెక్టర్ యశ్వంత్‌కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాపారులకు ఆయన పలు సూచనలు చేశారు. చెత్తను పంచాయతీ ట్రాక్టర్‌కు అందజేయాలని రోడ్లపై, కాలువల్లో వేయవద్దని సూచించారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట డిపివో జానా సత్యనారాయణ,ధవళేశ్వరం గ్రామ పంచాయతీ కార్యదర్శి డి సూరిబాబు తదితరులు ఉన్నారు.

# పేదల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

- వైఎస్సార్ సీపీ సిటీ, రూరల్ కోఆర్డినేటర్లు గూడూరి శ్రీనివాస్, చందన నాగేశ్వర్
- జగనన్న సురక్ష కార్యక్రమాలకు స్పందన



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వృద్ధురాలికి కళ్లజోడు పెడుతున్న చందన నాగేశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం రూరల్: రాష్ట్రంలో పేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. శనివారం వైఎస్సార్ సీపీ రూరల్ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి విద్య, ఆరోగ్యానికి పెద్దపీట వేశారన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా చేయాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్షను అమలు చేస్తున్నారన్నారు. ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రూరల్ నియోజకవర్గ పరిశీలకులు పేరికామేశ్వరరావు(పీకేరావు), పార్టీ రాష్ట్రకార్యదర్శి మింది నాగేంద్ర, జిల్లా ప్రధానకార్యదర్శి తాడాల చక్రవర్తి, జిల్లా కార్యదర్శి తాటికొండ విష్ణుమూర్తి, హితకారిణి డైరెక్టర్ దేవులపల్లి సరితారాణి, హుకుంపేట సొసైటీ చైర్‌పర్సన్ బొప్పన సుబ్బారావు, తలారి వరప్రసాద్, ఎన్‌వి.శేఖర్, పెనుమాక సునీల్, తీగిరెడ్డి శ్రీను, పెంకే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**దుళ్లలో..**

కడియం: దుళ్ల-1 గ్రామ సచివాలయం పరిధిలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్యశిబిరాన్ని చందన నాగేశ్వర్ ప్రారంభించారు. ఎంపీడీవో కె.రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 357మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. అనంతరం వెలుగు కార్యక్రమంలో వృద్ధులకు కంటి పరీక్షలు చేశారు. రాష్ట్రదేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ దొంతంశెట్టి చినవీరభద్రయ్య, శాప్‌డైరెక్టర్ భీమిరెడ్డినాగేంద్ర, జిల్లా ప్రధానకార్యదర్శి తాడాల చక్రవర్తి, ఎంపీటీసీ కట్టుంగనాగరాజు, ఊటుకూరి శైలజ, పంచాయతీ కార్యదర్శి శిరీష తదితరులు పాల్గొన్నారు.

**జగనన్న ఆరోగ్య సురక్షకు అద్భుత స్పందన**

రాజమహేంద్రవరం సిటీ: రాష్ట్ర ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అద్భుత స్పందన లభిస్తోందని వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉచిత వైద్యం, మందులు అందించే బృహత్తర కార్యక్రమాన్ని సీఎం జగన్ చేపట్టారన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు వైద్యం అందించేందుకు 15 వేల క్యాంపులు నిర్వహిస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, నక్కా శ్రీనగేష్, రాష్ట్ర గాండ్ల తెలుకుల కార్పొరేషన్ చైర్మన్ సంకిశ భవాని ప్రియ, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కాను బోయిన సాగర్, వైఎస్సార్ సీపీ క్లస్టర్ ప్రెసిడెంట్స్ పోలు విజయలక్ష్మి, మజ్జి అప్పారావు, పెంకే సురేష్, క్లస్టర్ ఇంచార్జి కొత్త విజయ రాజ్యలక్ష్మి, బర్రే కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మీయ సభ



సమావేశంలో మాట్లాడుతున్న చందన నాగేశ్వర్, చిత్రంలో పిల్లి సుభాష్‌చంద్రబోస్

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో అక్టోబరు మూడో వారంలో చేపట్టబోయే బీసీ మహాసభను విజయవంతం చేయాలని రాజ్యసభసభ్యుడు, వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పిల్లి సుభాష్‌చంద్రబోస్ పిలుపునిచ్చారు. శనివారం హుకుంపేటలో గోల్డెన్ సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్లో ఆ గ్రామ బీసీ సంఘీయుల ఆత్మీయ సమావేశం రాష్ట్ర శెట్టిబలిజ, గౌడ, ఈడిగ కార్పొరేషన్‌మాజీ చైర్మన్ పాలిక శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈసభలో పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఏపీగ్రీనింగ్ అండ్‌బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, ఆ పార్టీ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ముఖ్యఅతిథిలుగా పాల్గొని మాట్లాడారు. బీసీలకు అన్నింటా సముచిత స్థానం కల్పించిన సీఎం జగన్‌కు అందరూ అండగా నిలబడాలని కోరారు. బీసీ మహాసభ విజయవంతానికి గ్రామాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీనేతలు, బిసి కుల పెద్దలు,మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల స్థాయి ఇస్రో క్విజ్ పోటీలు



ఎంపికైన విద్యార్థులతో ఎంఈఓ లజపతిరాయ్



పోటీలకు హాజరైన విద్యార్థులు

కడియం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రపంచ అంతరిక్ష వారం-2023 కార్యక్రమంలో భాగంగా 8, 9, 10వ తరగతి విద్యార్థులకు మండలస్థాయి ఇస్రోక్విజ్ పోటీలు నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి వి.లజపతిరాయ్ ఒక్కొక్క తరగతి నుంచి ముగ్గురు చొప్పున తొమ్మిది మందిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. పదో తరగతి నుంచి జి.విజయలక్ష్మి, కె.మహేశ్వరరావు, ఏ.వెంకటేష్, తొమ్మిదో తరగతి నుంచి పి.మోహన్, సీహెచ్‌వీ మణికంఠ, వి.భరత్‌సందేశ్, ఎనిమిదో తరగతి నుంచి ఎండి.ప్రకాష్, ఎస్ఎస్.శ్రీలక్ష్మి, సీహెచ్.గౌతమి ఎంపికయ్యారని హెచ్ఎం ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ తెలిపారు. వారికి ఈ నెల 8వ తేదీన రాజమండ్రి ఆనంకళా కేంద్రంలో జరిగే ముగింపు కార్యక్రమంలో వీరికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయనున్నట్టు తెలిపారు.

కంబాలచెరువు : స్థానిక ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా రాజమహేంద్రవరం అర్బన్, రూరల్ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో చిత్రలేఖనంలో 170 మంది, క్విజ్ పోటీ లో 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్‌కుమార్ మాట్లాడారు. ఇస్రో అంతరిక్ష వారోత్సవ కార్యక్రమ పర్యవేక్ష కమిటీ సభ్యులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కె.పార్థసారథి, రాష్ట్ర చిన్న పత్రికల సంఘం ఉపాధ్యక్షులు జె.రమేష్ రాజా, ఎస్‌కేవీటీ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎంవీఎం.సుబ్రహ్మణ్యం, సీఆర్పీలు జయంతి శాస్త్రి, జె.శ్రీనివాసరావు, పబ్బినీడి ప్రసాద్, ఇందిర, నాగలక్ష్మి, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0 మెగా విజయవంతం




పారిశుధ్య కార్మికులను సత్కరించిన కలెక్టర్ మాధవీలత, చిత్రంలో కమిషనర్ దినేష్ కుమార్, జేసీ తేజ్ భరత్, సహాయ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, రుడా మాజీ చైర్ పర్సన్ షర్మిలారెడ్డి

- కలెక్టర్ కె.మాధవీలత
- 25 మంది శానిటరీ కార్మికులకు సన్మానం

రాజమహేంద్రవరం సిటీ: పరిశుభ్ర నగరంగా రాజమహేంద్రవరాన్ని తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పిలుపు నిచ్చారు. శనివారం రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవా, ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0 మెగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 17వ తేదీ నుంచి వివిధ స్వచ్ఛంద సంఘాల సభ్యులు, నగర ప్రజలు, నగరపాలక సంస్థ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది భాగస్వామ్యంతో ఘాట్లు, పార్కులు, మార్కెట్లు, కార్యాలయ భవనాలకు శుభ్రపరిచే పనులు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నామని కలెక్టర్ అన్నారు. అనంతరం 25 మంది పారిశుధ్య కార్మికులను సత్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, రుడా మాజీ చైర్ పర్సన్ షర్మిలా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విలు విద్యలో విద్యార్థుల ప్రతిభ

రాజమహేంద్రవరం రూరల్: కోల్‌కత్తాలోని హెరిటేజ్ స్కూల్‌లో ఈనెల 27వ తేదీ నుంచి 29వ తేదీ వరకూ జరిగిన జాతీయస్థాయి విలు విద్య పోటీల్లో కవలగొయ్యిరోడ్డులోని ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. ఈ పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు నవంబరులో గుజరాత్‌లో జరిగే ఎస్‌జీఎఫ్ఐ జాతీయ క్రీడల్లో పాల్గొంటారని పాఠశాల డైరెక్టర్ యేలేటి రవిబాబు తెలిపారు. అండర్-19 బాలురవిభాగంలో ఇండియన్ రౌండ్ విభాగంలో స్వర్ణ పతకం, అండర్-19 బాలికల విభాగంలో ఇండియన్ రౌండ్ విభాగంలో రజత పతకం, అండర్-17 బాలుర విభాగంలో రికర్వ్‌రౌండ్‌లో బి.రితిక్‌సాయితేజ స్వర్ణ పతకం, అండర్-14 బాలికల విభాగంలో రికర్వ్ రౌండ్‌లో రజతపతకం, అండర్-19 బాలురు విభాగంలో రికర్వ్‌రౌండ్‌లో ఎన్.శ్రీచరణ్‌వర్మ రజతపతకం సాధించారన్నారు. విద్యార్థులను పలువురు అభినందించారు.

## వాటర్ ట్యాంకు, కుర్చీల అందజేత



స్వర్ణాంధ్ర బహూకరించిన వాటర్ ట్యాంక్, కుర్చీలు

రాజమహేంద్రవరం సిటీ: గత 25ఏళ్లుగా స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఉభయ గోదావరి జిల్లాల్లో చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని లైయన్స్ క్లబ్ పూర్వపు జిల్లా గవర్నర్ గ్రంధి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం నగరంలోని మోచి వీధిలో ఉన్న ప్రభుత్వ బాలుర పరిశీలన గృహానికి స్వర్ణాంధ్ర రాంబాబు ఆధ్వర్యంలో 1000 లీటర్ల వాటర్ ట్యాంకు, 25 కుర్చీలను బహూకరించారు. ఈ సందర్భంగా వసతి గృహం సూపరింటెండెంట్ కె.భాస్కరరావు మాట్లాడుతూ వివిధ సందర్భాల్లో గుబ్బల రాంబాబు బాలుర పరిశీలన గృహానికి వచ్చినప్పుడు రిక్వైర్మెంట్ అడిగిన వెంటనే స్వర్ణాంధ్ర తరుపున సాయం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే 'గడప గడపకూ'

- సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి
- 40వ డివిజన్‌లో గడపగడపకూ మన ప్రభుత్వం



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి

రాజమహేంద్రవరం సిటీ: ప్రజా సమస్యలకు పరిష్కారం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం స్థానిక 40వ డివిజన్‌లో టింబర్ మర్చంట్ హాల్ వినాయకుడి గుడి వరకూ గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. పార్టీ నాయకులతో శ్రీనివాస్ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రజలకు ఎన్నో పథకాలు అందించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అంతా తోడుగా ఉండి వచ్చే ఎన్నికల్లో గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు అడపా శ్రీహరి,పార్టీ నాయకులు సంకిస భవాని ప్రియా, గేడి అన్నపూర్ణ రాజు, దుంగ సురేష్, దమ్ము అప్పాజీ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## గాదాలమ్మనగర్‌లో చోరీ

రాజమహేంద్రవరం రూరల్: ఇంటిలో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు 10 కాసుల బంగారపు వస్తువులు, రూ.20 వేలు నగదు చోరీ చేశారని గాదాలమ్మనగర్‌కు చెందిన బొమ్మా సత్యనారాయణమూర్తి శనివారం బొమ్మూరు పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం .. గాదాలమ్మనగర్‌కు చెందిన సత్యనారాయణమూర్తి ఈ నెల 16వ తేదీన భార్యతో కలిసి నాసిక్ వెళ్లారు. ఇంటి తలుపులు తీసి ఉండడం చూసి పక్కన ఉన్న హేమలత అనే ఆమె సత్యనారాయణ మూర్తికి ఫోన్ చేసి చెప్పగా శుక్రవారం ఉదయం ఇంటికివచ్చి చూసుకున్నారు. ఇంటిలోని బీరువాలో 10 కాసులు బంగారపు వస్తువులు, రూ.20వేలు నగదు చోరికి గురయ్యాయని సత్యనారాయణమూర్తి పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

# క్లస్టర్ ప్రెసిడెంట్లకు అభినందన



నూతన అధ్యక్షులను అభినందిస్తున్న ఎంపీ భరత్‌రామ్, డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం సిటీ నియోజక వర్గంలో నూతనంగా నియమితులైన క్లస్టర్ ప్రెసిడెంట్లను ఎంపీ మార్గాని భరత్ రామ్, వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, పార్టీ నగర అధ్యక్షులు అడపా శ్రీహరి అభినందించారు. శనివారం స్థానిక తిలక్ రోడ్డులోని వైఎస్సార్ సీపీ సిటీ కార్యాలయంలో నూతన ప్రెసిడెంట్లు పెంకె సురేష్, మజ్జి అప్పారావు, పోలు విజయలక్ష్మిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గాండ్ల, తెలుకుల కార్పొరేషన్ చైర్ సర్పన్ సంకిస భవాని ప్రియ, రాష్ట్ర పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుడు కానుబోయిన సాగర్, పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జులు బర్రే కొండబాబు, కొత్త విజయ రాజ్యలక్ష్మి నక్కా శ్రీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'పిన్నింటి'కి పరామర్శ

ధవళేశ్వరం: మాతృవియోగంతో బాధపడుతున్న ధవళేశ్వరం మాజీ సర్పంచ్ పిన్నింటి ఏకబాబును శనివారం వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్,రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్, వైఎస్సార్ సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్ పరామర్శించారు. ఇటీవల పిన్నింటి ఏకబాబు మాతృమూర్తి పిన్నింటి అనసూయ మృతి చెందారు. శనివారం ధవళేశ్వరంలోని పిన్నింటి ఏకబాబు నివాసానికి వచ్చిన ఎంపీ భరత్‌రామ్, రాజ్యసభ సభ్యులు బోస్ అనసూయ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వీరి వెంట మాజీ కార్పొరేటర్లు పాలిక శ్రీను, బుడ్డిగ శ్రీనివాస్,వైఎస్సార్ సీపీ నాయకులు డాక్టర్ చొల్లంగి సత్యగిరి తదితరులు ఉన్నారు.

**అంగర కుటుంబానికి..**

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ఇటీవల మృతి చెందిన అంగర ఉమామహేశ్వరరావు(ఉమ) కుటుంబాన్ని వైఎస్సార్ సీపీపార్లమెంటరీ చీఫ్‌విప్, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ పరామర్శించారు. శనివారం సాయంత్రం ఎంపీలు భరత్, బోస్ ఇద్దరూ కలిసి అంగర నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**ఏకబాబును పరామర్శించిన పితాని, గోరంట్ల**

ధవళేశ్వరం: స్థానిక మాజీ సర్పంచ్ పిన్నింటి ఏకబాబును మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి శనివారం పరామర్శించారు. ఏకబాబు మాతృమూర్తి పిన్నింటి అనసూయ ఇటీవల మృతి చెందారు. శనివారం ధవళేశ్వరంలోని ఏకబాబు స్వగృహానికి వచ్చిన పితాని సత్యనారాయణ, గోరంట్ల బుచ్చయ్యచౌదరి పిన్నింటి అనసూయ చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించి. ఏకబాబు, కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. వారితోపాటు మార్ని వాసుదేవరావు,ఆళ్ళ ఆనందరావు,కుడిపూడి సత్తిబాబు,మజ్జి పద్మావతి,సింగ్ సురేంద్ర,పిల్లా తనూజ,వర్రే రాజేష్,సావాడ శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్లానింగ్ ప్రక్రియపై శిక్షణ

- డ్వామా పీడీ జగదాంబ

రాజమహేంద్రవరం రూరల్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో నిర్వహించాల్సిన 2024-2025 ప్లానింగ్ ప్రక్రియను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ పి.జగదాంబ స్పష్టం చేశారు. శనివారం బొమ్మూరులోని జిల్లా నీటియాజమాన్య సంస్థ కార్యాలయంలో 2024-25 లక్ష్యంపై ముందస్తు కార్యశాల నిర్వహించారు. పి.జగదాంబ మాట్లాడుతూ, 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గుర్తించిన క్షేత్రస్థాయి పనులను ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఆమేరకు సంబంధించిన అంచనాలు యుక్తధారా పోర్టల్‌లో అమలు చేయవలసిన పనుల గుర్తింపు కార్యాక్రమాన్ని అక్టోబర్ రెండో తేదిన జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో గ్రామ పంచాయతీలలో పనులను చేపట్టాలని ఆ మేరకు దిశా నిర్దేశం చేశామన్నారు. ఈ పనుల గుర్తింపు కార్యాక్రమంలో గ్రామస్తులను వార్డు సభ్యులను, పంచాయతీ కార్యాదర్శులు, గ్రామ వలంటరీలు, ఇంజినీర్ అసిస్టెంట్లను భాగస్వాములను చేస్తూ అన్ని వర్గాల వారి అభిప్రాయలను పరిగణంలోనికి తీసుకోవాలన్నారు.పనుల గుర్తింపు ప్రక్రియ కార్యాక్రమాన్ని నిర్వహించాలని క్షేత్ర స్థాయి అధికారులను, సాంకేతిక సిబ్బందిని ఆదేశించారు. కొవ్వూరు ఏపీడీ పీఎస్.అప్పలరాజు, ఏపీవోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, జేఈలు, టీఏలు పాల్గొన్నారు.

## పోక్సో చట్టం, నష్ట పరిహారాలపై అవగాహన




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో పోక్సో చట్టం, నష్ట పరిహాలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత హాజరై మాట్లాడారు. పోక్సో చట్టం, నష్ట పరిహార పథకాలు, ప్రీ అరెస్టు, అరెస్టు, రిమాండ్ దశల్లో అందుబాటులో ఉన్న న్యాయ సేవలు తదితర అంశాల పై అవగాహన కల్పించారు. ప్రజలందరూ న్యాయ చట్టాలను తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు. అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.మాధురి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి ప్రసంగించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయస్థాన ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పర్మనెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ పై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జి.శ్రీనివాస రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతల నిరసన

రాజమహేంద్రవరం రూరల్: చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్యచౌదరి ఆధ్వర్యంలోఆయన నివాసంలో ధ్వని నిరసన తెలిపారు. బూరలు, కంచాలు, ఈలలతో మోత మోగిద్దాం కార్యక్రమం నిర్వహించారు. మత్సేటిప్రసాద్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్‌లో సత్తా చాటిన విద్యార్థులు

ప్రకాశంనగర్: రాష్ట్ర స్థాయి అండర్-17 బ్యాడ్మింటన్ పోటీలకు ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థి బత్తిన పార్థు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంవీఎం సుబ్రహ్మణ్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ జిల్లా స్కూల్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ,ద్రోణ బ్యాడ్మింటన్ అకాడమీలో జరిగిన పోటీల్లో పార్థు ఈ ఘనత సాధించినట్లు తెలిపారు..ఇదే పాఠశాల కు చెందిన 7 వ తరగతి విద్యార్థిని కె.ఉషశ్రీ అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైందన్నారు.

# ప్రొఫెసర్ మాధవికి సత్కారం

రాజమహేంద్రవరం రూరల్: ఉద్యోగ విరమణ పొందిన అగ్రహణమి ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ మాధవికి శనివారం అభినందన సభ నిర్వహించారు. కాతేరు వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ చవా స్యామ్‌రాజునాయక్ ఆధ్వర్యంలో పలువురు ఆమెను సన్మానించారు. ఈసందర్భంగాఆమెతో పనిచేసిన ప్రొఫెసర్లు డాక్టర్ పి.అమ్మాజీ, డాక్టర్ టి.అనురాధ, డాక్టర్ దయాకర్, డాక్టర్ వసంత భాను, డాక్టర్ విజయకృష్ణ, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ ఉమామహేశ్వరి, డాక్టర్ జి.రమేష్ వారి అనుభవాలు గురించి వివరించారు



మాధవి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం



